ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు

మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

- వ్యవసాయ రుణపరిమితిని పెంచాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి
- డిస్ట్రిక్ట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం

కలెక్టరేట్, ఫిబ్రవరి 8: చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు విరివిగా రుణాలు అందజేసి ప్రోత్సాహం అందించాలని, వ్యవసాయ రుణాలు పెంచాలని డిస్ట్రిక్ట్ లెవల్ బ్యాంకర్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బ్యాంకర్లను ఆదేశించారు. జి ల్లా స్థాయి బ్యాంకర్స్, అధికారుల సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించారు. జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి మల్లికార్జున్‌రావు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు, సాధింపులు, గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని ప్రస్తుత బ్యాంకులు ఆర్థిక సంవత్సరంలో తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. సోలార్ విద్యుత్ యూనిట్లను స్థాపనకు ముందుకు వచ్చే పవర్‌లూమ్, రైస్‌మిల్లులు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, చిన్నతరహాపరిశ్రమలు, హౌసింగ్ యజమానులకు బ్యాంకర్లు రుణాలు అందజేసి, ప్రోత్సాహం అందించాలన్నారు. జిల్లాలో సూక్ష్మ, మధ్య, చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు ఆర్థిక ప్రోత్సాహాన్ని మరింతగా పెంచాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ బ్యాంకర్లు, అధికారులతో కలిసి జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2024-25 ను ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఎల్‌డీఎం మల్లికార్జున్‌రావు, ఆర్బీఐ ఎల్డీవో సాయితేజారెడ్డి, నాబార్డు డీజీఎం జయప్రకాశ్, యూబీఐ చీఫ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్, డీపీవో రవీందర్, డీఏవో భాస్కర్, డీఎఫ్‌వో శివప్రసాద్, డీఆర్డీవో శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ పాల్గొన్నారు.

మామిడిపల్లిలో విద్యుత్ కాంతుల్లో మెరిసిపోతున్న శ్రీసీతారామస్వామి దేవాలయం

నేడే మాఘమాస జాతర

హాజరుకానున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

కోనరావుపేట, ఫిబ్రవరి 8: వేములవాడ అనుబంధ మామిడిపల్లి శ్రీసీతారామస్వామి దేవాలయ ఆవరణలో జరిగే మాఘ అమవాస్య జాతరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. గురువారం జాతర ఏర్పాట్లను తహసీల్దార్ విజయ్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు, ఎస్ఐ ఆంజనేయులు పర్యవేక్షించారు. అలాగే నాగారం శ్రీకోదండ రామస్వామి ఆలయ వద్ద జరిగే మాఘ మాస జాతరకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ తెలిపారు. మండలంలోని మామిడిపల్లి, నాగారం రామాలయం, ధర్మారంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద జరిగే మాఘ అమవాస్య జాతరకు కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరుకానున్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

అఖిల

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 8 : రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కందికట్కూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పసుల అఖిల ఎంకికైనట్లు పీఈటి సాబీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 16విభాగంలో నిర్వహించిన ఎం పిక పోటీలో ఈ విద్యార్థిని ఎంపికైనట్లు వెల్లడించారు. అఖిలను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

నల్లమట్టి తరలింపుపై విచారణ

బోయినపల్లి, ఫిబ్రవరి 8: స్తంభంపల్లి నుంచి నల్లమట్టి తరలింపుపై గురువారం మైనింగ్ ఏడీ రఘుబాబు విచారణ జరిపారు. స్తంభంపల్లి నుంచి నిల్వ చేసిన నల్లమట్టి అక్రమంగా తరలిస్తుండగా బోయినపల్లి గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ప్రాథమికంగా విచారణ జరిపినట్లు తెలిపారు. శుక్రవారం రెవెన్యూ అధికారులతో సంయుక్తంగా విచారణ జరుపుతామని చెప్పారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 8: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని డీఈవో రమేశ్‌కుమార్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. రాబోయే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇక్కడ హెచ్ఎం మోతీలాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లకు వసతులు కల్పించాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 8 : పెద్దలింగాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు వసతులను కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం డబుల్ బెడ్రూం ఇండ్లను సందర్శించి మాట్లాడారు. మూడు నెలలుగా నివాసం ఉంటున్నా లబ్ధిదారులకు కనీస వసతులు లేవని, అధికారులు వెంటనే స్పందించి వసతులను కల్పించాలని కోరారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

సోషల్ మీడియాతో జాగ్రత్త

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 8: సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని షీ టీం ఏఎస్ఐ ప్రమీల హెచ్చరించారు. గురువారం గొల్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్‌లో తమ ఫొటోలు షేర్ చేసి ఇబ్బందుల పాలు కావద్దని సూచించారు. ఇక్కడ హెచ్ఎం మురళీధర్ ఉన్నారు.

అంకాపూర్‌కు విజ్ఞాన యాత్ర

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 8: ఎల్లారెడ్డిపేట ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం గురువారం వ్యవసాయ విజ్ఞాన యాత్రలో భాగంగా అంకాపూర్‌కు వెళ్లినట్లు పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి తెలిపారు. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అధిక దిగుబడులు పొందే విధానం, నూతన సాగు పద్ధతులపై అధ్యయనం చేసేందుకు ఇది ఉపయోగపడిందని చెప్పారు. ఇక్కడ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు సతీశ్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, సుధాకర్, ప్రభాకర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, సీఈవో కిశోర్ ఉన్నారు.

తాడూరులో ఆత్మీయ సన్మానం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 8: తంగళ్లపల్లి మండలం తాడూరు మాజీ సర్పంచ్ సురభి సరిత, వార్డు సభ్యులు, సిబ్బందికి గురువారం ఎంపీటీసీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జ్ఞాపికలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవిలో లేకున్నా గ్రామానికి సేవలందించాలని కోరారు.

స్టీల్ ప్లేట్ల వితరణ

కోనరావుపేట, ఫిబ్రవరి 8: నాగారం కోదండ రామస్వామి ఆలయ ఆవరణలో మాఘ అమవాస్య జాతరలో ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆలయ ఆవరణలో జరిగే అన్నదాన కార్యక్రమానికి చెన్నమనేని కుటుంబ సభ్యులు, హైదరాబాద్‌కు చెందిన శైలజ స్టీల్ ప్లేట్లను వితరణ చేసినట్లు పేర్కొన్నారు.

సహకార సంఘాల ఎన్నికలకు సిద్ధం కావాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 8: ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల ఎన్నికలకు సిద్ధం కావాలని పశువైద్యాధికారి సంతోష్ సూచించారు. గురువారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని యాదవ సంఘంలో గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామ సొసైటీ సంఘాల ఎన్నికలు, ఓటరు జాబితా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్, గౌరవాధ్యక్షుడు బండి దేవేందర్‌యాదవ్, నాయకులు ఉన్నారు.

అయోధ్యకు తరలిన నాయకులు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 8: వేములవాడ నియోజకవర్గంలోని బీజేపీ శ్రేణులు అయోధ్య దర్శనానికి తరలివెళ్లగా జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ జెండా ఊపి వాహనాన్ని ప్రా రంభించారు. నియోజవర్గం వారీగా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడంతో వేములవాడ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు శ్రీరాముని దర్శనానికి తరళివెళ్లారు. ఇక్కడ బీజేపీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, పట్టణాధ్యక్షుడు సంతోష్‌బాబు పాల్గొన్నారు.

మాజీ సర్పంచులకు సన్మానం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 8: బాలరాజుపల్లి, వెంకటాంపల్లి మాజీ సర్పంచులు తిరుపతి, చంద్రయ్యను గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సన్మానించారు. హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయులు బాలచందర్, రవికుమార్, బాబు, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, రజిత, చక్రపాణి, నరేశ్ పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

కోనరావుపేట, ఫిబ్రవరి 8: సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు విమల పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో దేశ వ్యాప్త సమ్మె పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు. ఇక్కడ జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, బాలమణి, కవిత ఉన్నారు.

వేములవాడ, ఫిబ్రవరి 8: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో అన్ని కార్మిక సంఘాల పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలో గురువారం బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు బాల్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ నాయకుడు మల్లయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు రుక్మిణి, అశోక్, లక్ష్మణ్, గాజుల పోశెట్టి ఉన్నారు.

కరెంటు స్టార్టర్లు దహనం

కోనరావుపేట, ఫిబ్రవరి 8: ధర్మారంలో రైతు గుంగుల మహేశ్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రం వద్ద రెండు కరెంట్ మోటర్ స్టార్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని గురువారం బాధిత రైతు కోరాడు.

కేటీఆర్‌ను కలిసిన బంజారా నాయకులు

ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిసిన నరేష్‌నాయక్

రుద్రంగి, ఫిబ్రవరి 8: హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ నరేశ్ నాయక్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు న ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని, ప్రభుత్వ భూములకు బ్యాంకు లోన్లు ఇప్పిం చేలా అసెంబ్లీలో చర్చించాలని కేటీఆర్‌ను కోరామన్నారు.

కంప్యూటర్ల సరఫరాకు ఓపెన్ టెండర్లు

చందుర్తి,ఫిబ్రవరి 8: చందుర్తి, రుద్రంగి మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, కస్తూర్బా గాం ధీ బాలికల పాఠశాలల్లో కంప్యూటర్ల సరఫరా కోసం ఓపెన్ టెండర్లను స్వీ కరిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు మండలాల్లోని పాఠశాలలకు 109 కంప్యూటర్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. ఒక్కో కంప్యూటర్ విలువ రూ.20వేల వరకు ఉంటుందన్నారు. కంప్యూటర్లను సంబంధిత పాఠశాలలకు సరఫరా చేసి ఇన్‌స్టాలేషన్ చేసేందుకు అర్హత కలిగిన ఏజెన్సీలు 10 నుంచి 13 వరకు సాయంత్రం 5గంటలలోపు మండల విద్యా వనరుల కేంద్రంలో దరఖాస్తులను అందజేయాలని కోరారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

ముస్తాబాద్, ఫిబ్రవరి 8: చీకోడులో కాకతీయుల కాలంలో నిర్మించిన స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం గురువారం వేదపండితులు ఘనంగా నిర్వహించారు. కల్యాణంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కట్నకానుకలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

ఓటరు తుది జాబితా విడుదల

జిల్లాలో ఓటర్లు 4,70,438		సిరిసిల్ల నియోజకవర్గం		వేములవాడ నియోజకవర్గం	
		మొత్తం ఓటర్లు	2,45,115	మొత్తం ఓటర్లు	2,25,323
పురుషులు	2,26,923	పురుషులు	1,19,140	పురుషులు	1,07,783
మహిళలు	2,43,475	మహిళలు	1,25,967	మహిళలు	1,17,508
సర్వీస్ ఓటర్లు	159	ఇతరులు	08	ఇతరులు	32
ఇతరులు	40	సర్వీస్ ఓటర్లు	106	సర్వీసు ఓటర్లు	53

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఓటర్ల తుది జాబితాను కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం విడుదల చే శారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ని యోజకవర్గాల్లో మొత్తం 4,70,438 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 2, 26,923, మహిళలు 2,43,475, సర్వీస్ ఓటర్లు 159 మంది, 40 మంది ఇతరులున్నారు. ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. సాధారణ ఓటర్లతో పాటు రెండు నియోజకవర్గాలలోనూ సర్వీసు ఓటర్లు 159మంది ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. 1 జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

పల్లె ప్రగతి స్ఫూర్తిగా కార్యక్రమాలు

పోతుగల్ గ్రామంలో పూర్తి చేయాల్సిన పనులపై చర్చిస్తున్న ప్రత్యేకాధికారులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): పల్లెల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. గత కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమాలను స్ఫూర్తిగా నేటి నుంచి ఈ నెల 15వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నది. జిల్లాలోని 13 మండలాల్లో 255 పంచాయతీలున్నా యి. అయితే ఇటీవలే పాలకవర్గాల గడువు ముగియడంతో ప్రభుత్వం 139 మంది ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ క్రమంలో పారిశుధ్యం పడకేసే అవకాశాలుండడంతో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఆశకార్యకర్తలు, ఏఎన్ఎంలు, స్వయం సహాయక బృందాల మహిళలను ఇందులో భాగస్వామ్యం చేయనున్నది. పల్లెలో నెలకొన్న సమస్యలను తొలుత తెలుసుకుని, కలెక్టర్ అనుమతితో సమస్యలు పరిష్కరించనున్నారు. అతిసార, విషజ్వరాల లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, మురుగు కాలువల్లో నిండిన పూడిక తీయడం, పాడుబడ్డ బావులు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తొలగించడం లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. జీపీని బట్టి రూ.లక్ష నుంచి 3లక్షల వ్యయం ఖర్చయ్యే వాటిని పరిష్కరిస్తారు. మేజర్ పంచాయతీలో నిధులు ఎక్కువ కేటాయిం చే అవకాశం ఉంది. పంచాయతీలో ఉన్న బడ్జెట్ నుంచే పనులకు వెచ్చిస్తారని అధికారులు తెలిపారు.

డ్రగ్స్ నివారణకు సదస్సులు

గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసగా మారిపోతున్నది. ఇటీవలి కాలంలో కేసు లు పెరుగుతుండగా, యువతను అప్రమత్తం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నది. ఓ వైపు పోలీసు శాఖ గంజాయి మ త్తు వదిలించేందుకు దాడులు చేస్తున్నది. అయినప్పటికీ అక్కడక్కడ సరఫరా చేస్తున్న వారు పట్టుపడుతూనే ఉన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులు, పల్లెల్లోని యువతకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం సదస్సులు నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

ప్రజల భాగస్వామ్యంతో పూర్తి చేస్తాం..

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలతో పాటు యువతను భాగస్వామ్యం చేస్తున్నాం. ఇప్పటికే గ్రామాలలోని పనులు, సమస్యలను గుర్తించాం. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ పంచాయతీని బట్టి రూ.లక్ష నుంచి రూ.3లక్షల దాకా ఖర్చయ్యే పనులన్నింటినీ పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ముఖ్యంగా రక్షిత మంచినీటి పైపులు, ట్యాంకులు లీకేజీపై దృష్టిసారించాం. వాటి సమస్యలు పరిష్కరిస్తాం.

- యెనగందుల రవీందర్, డీపీవో

వైద్యం కోసం సహాయం చేయరూ..

దవాఖానలో కొడుకుతో తల్లి లక్ష్మి

- దవాఖానలో చికిత్స పొందుతున్న యువకుడు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 8: తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లెకు చెందిన ములిగే మహేందర్ (22) మహేందర్ పదోతరగతి పూర్తి చేసి, పెయింటింగ్ పనికి వెళ్తున్నాడు. ఈ నెల 2న పెయింటింగ్ పనికి వెళ్లి, బైక్ అదుపు తప్పి కింద పడిపోయి, తీవ్రగాయాలపాలయ్యాడు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ముక్కు, పండ్లు తదితర అవయాలు దెబ్బతిన్నాయి. సర్జరీ చేయాలని వైద్యులు తెలుపడంతో చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ఆపన్నహస్తం కోసం కుటుంబీకులు ఎదురుచూస్తున్నారు. దాతలు 8712129364, 9618698506 నెంబర్లకు ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని వేడుకుంటున్నారు.

గొర్ల,మేకల షెడ్డుపై కుక్కల దాడి

6 గొర్రెలు, 20 కోళ్లు మృత్యువాత

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 8: తంగళ్లపల్లి మండల కేంద్రంలో పర్కపల్లి తిరుపతికి చెందిన గొర్రెల షెడ్డుపై వీధి కుక్కలు దాడి చేయగా 6 గొర్రెలు, 20 కోళ్లు మృతిచెందాయి. దీంతో రూ.లక్షకుపైగా నష్టం వాటిల్లిందని తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ మానస పశు వైద్యాధికారి సంతోష్‌కుమార్‌తో కలిసి పరిశీలించి, తిరుపతిని ఆదుకోవాలని కోరారు. మాజీ జడ్పీటీసీ అంతయ్య బాధితుడిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇక్కడ పడిగెలరాజు, జగత్ ఉన్నారు.

పోలీస్ బెటాలియన్‌లో పోలీసుల ఫైరింగ్ ప్రాక్టీస్

17వ పోలీస్ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 8: సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్‌లో గురువారం పోలీసు అధికారులు, సిబ్బంది ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డితో కలిసి ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు. అనంతరం ఫైరింగ్‌లో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇక్కడ డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రచారి, రవికుమార్, సీఐలు రఘుపతి,సదన్‌కుమార్, శశిధర్‌రెడ్డి, కరుణాకర్, కిరణ్‌కుమార్, ఆర్ఐలు యాదగిరి, మధుకర్, రమేశ్, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నరేశ్‌నాయక్

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 8: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేశ్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 3కోట్లకు పైగా, రాష్ట్రంలో 35 లక్షల జనాభా ఉన్న గిరిజనులను గుర్తించి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు ప్రకటించాలన్నారు. వేడుకల నిర్వహణ కోసం ప్రతి నియోజకవర్గానికి రూ.లక్ష కేటాయించాలని కోరారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి పాలకమండలిలో గిరిజన అభ్యర్థి ఒకరికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మోహన్‌నాయక్, రమేశ్‌నాయక్, రాజేశ్‌నాయక్, గంగాధర్, నవీన్‌నాయక్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ

వేములవాడ, ఫిబ్రవరి8: వేములవాడ పురపాలక సంఘం వైస్ చైర్మన్ ఎన్నిక ఈ నెల 12న నిర్వహించనుండగా బీఆర్ఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని బలాన్ని చాటుకునేందుకు సిద్ధమైంది. పార్టీ తరపున 4వ వార్డు కౌన్సిలర్ మారం కుమార్, బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన 14వ వార్డు కౌన్సిలర్ బింగి మహేశ్ వైస్ చైర్మన్‌కు పోటీపడుతున్నారు. బింగి మహేశ్ శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం 28 మంది వార్డు కౌన్సిలర్లు ఉండగా పురపాలక సంఘంలో బీఆర్ఎస్‌కు 16మంది ఉన్నారు. వీరితో పాటు నలుగురు స్వతంత్రులు కూడా మారం కుమార్‌కు మద్దతు తెలుపుతున్నారు. బీజేపీ చెందిన ముగ్గురు కౌన్సిలర్లు కూడా మారం కుమార్‌కు మద్దతు తెలుపుతుండగా వైస్ చైర్మన్ బీఆర్ఎస్‌కు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఇలా ఉన్నప్పటికీ పార్టీ కౌన్సిలర్లు జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విప్ జారి చేశారు. సోమవారం జరిగే ప్రత్యేక సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరై తమ ఓటును 4వ వార్డ్ కౌన్సిలర్ మారం కుమార్ కు అనుకూలంగా వేసి వైస్ చైర్మన్ గా ఎన్నుకోవాలని పార్టీ ఆదేశాల మేరకు జారీ చేసినట్లు వెల్లడించారు.

రోడు భద్రతా నియమాలను పాటిద్దాం

వేములవాడ : అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 8: రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలపై నిర్వహించిన ఫ్లాష్ మాబ్‌కు ఎస్పీ హాజరై మాట్లాడారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

వేములవాడ, ఫిబ్రవరి 8: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టడంలో సహకరించాలని వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ పేర్కొన్నారు. గురువారం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులతో కలిసి రాజన్న ఆలయం ఎదుట ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇక్కడ వైద్యురాలు దీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు దుబ్బ రాజేశ్వరస్వామి జాతర

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 8: నాగయ్యపల్లి దుబ్బరాజేశ్వరస్వామి జాతర శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 4గంటలకు శివ కల్యాణం, రథోత్సవం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పోచమ్మ బోనాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొడుముంజలో శుక్రవారం రామప్ప జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివ కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

చరిత్రను అక్షరూపంలో దాచుకుందాం

వేములవాడ, ఫిబ్రవరి 8: చరిత్రను అక్షర రూపంలో దాచుకొని భావితరాలకు అందిద్దామని చారిత్